**ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను**

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, పాల్వంచ, ఎల్లారెడ్డి, భిక్కనూరు మండలాలకు రిపోర్టర్‌లు కావలెను.

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

**9963891967**

జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

**నిజామాబాద్ కామారెడ్డి**


సోమవారం, ఏప్రిల్ 13, 2026 పేజీలు: 6

# నత్త నడకన కొనసాగుతున్న బీటీ రోడ్డు పనులు

-శీలాపలకం కె పరిమితమైన ఉత్తనూర్ వజపల్లి బీటీ రోడ్డు
-గత సంవత్సరం జూన్ లో శంకుస్థాపన నేటికీ నత్తనడకన
-ప్రజల క్షేమం కోరని ప్రజాప్రతినిధులు



సదాశివనగర్, ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి)
సదాశివనగర్ మండలం ఉత్నూరు వజ్జ పల్లి గ్రామాల మధ్య బిటి రోడ్డు పనులు నత్త నడకన కొనసాగుతుంది అని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గత సంవత్సరం జూన్ లో బీటీ రోడ్డు పనులు ప్రారంభమవ్వగా నేటికీ పూర్తి కాలేదు రెండు గ్రామాల ప్రజలు వ్యవసాయ పనుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బ్యాంకు లావాదేవీల కోసం ఈ రోడ్డు మార్గం గుండా వెళుతుంటారు గత సంవత్సరములో పనులు ప్రారంభించగా నేటికీ 10 నెలలు గడుస్తున్న శిలపాలకలకే పరిమితం అయినా పనులు ఎక్కడి గొంగడి అక్కడే వేసినట్టు నత్త నడకన కొనసాగుతున్నాయి. ఎండాకాలం ముగిసి వానకాలం ప్రారంభం అవుతే విత్తనాలు కలుపు మందులు బ్యాంకు లావాదేవీల కోసం తిరుగుతూ ఉంటారు కావున ప్రజల అభిప్రాయార్థం పై అధికారులు గమనించి ప్రజల క్షేమం కోసం నత్త నడకన పనులు పూర్తి చేయించాలని ఇరు గ్రామాల ప్రజలు కోరుచున్నారు ఇకనైనా అధికారులు స్పందించి బీటీ రోడ్డు పనులు పూర్తి చేయించాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు




## లోలం గ్రామంలో ముదిరాజ్ కుటుంబాలపై

# వేధింపులు

## 50 కుటుంబాలు ఆందోళన




**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) ఏప్రిల్. 14**
ఇందల్వాయి మండలంలోని లోన గ్రామంలో ముదిరాజ్ కులానికి చెందిన సుమారు 50 కుటుంబాలు త్రీవ ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఆరోపణలు వెలుపడుతున్నాయి గ్రామంలో వీడిసి సభ్యులు పెత్తనం కారణంగా ఉత్తమపై చిత్రహింసలు జరుగుతున్నాయని బాధితులు వాపోతున్నారు. గ్రామానికి చెందిన నడిపి గంగారం తెలిపిన వివరాల ప్రకారం. ముదిరాజ్ కుటుంబాలందరూ కలిసి పెద్ద మాలయం నిర్మించుకొని పూజలు నిర్వహిస్తున్నారు. అయితే ఆ ఈ విషయం సహించలేక కొందరు వీడిసి సభ్యులు కక్ష కట్టినట్లు ఆరోపిస్తున్నారు సుమారు 6 ఎకరాల 20 గుంటల పట్టా భూమిలో సాగు చేస్తూ ఉంటూ నివసిస్తున్న మమ్ములను బెదిరింపులకు గురిచేస్తున్నారని. పి నడిపి గంగారం ముత్యం సీతారాం బోండ్ల చిన్నాన్న కుటుంబాలను గ్రామంలోకి తిరువనీయకుండా అడ్డంగా రాళ్ల కుప్పలు వేసి ఫోన్ ద్వారా సంప్రదింపు కూడా నీకు ఇస్తున్నారని ఆరోపించారు గ్రామ రహదారులపై

# రాష్ట్రంలో భానుడు భగ..భగ..

**నిజామాబాద్ జిల్లాలో 41.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు**

**జాతీయ రహదారులపై ఎండమావులు**



**నిజామాబాద్, ఏప్రిల్ 12 :**
రాష్ట్రంలో ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. నిజామాబాద్ జిల్లాలోని పెర్కిట్, భీంగల్,

# రాష్ట్రంలో అర్బన్ నక్సల్స్ లేరు

### రోడ్డు ప్రమాదాల నియంత్రణకు 'అరైవ్ అలైవ్'
### ప్రజలకు మరింత చేరువగా పోలీస్ వ్యవస్థ: డీజీపీ

కోల్‌సిటీ/కన్నెపల్లి/ఆసిఫాబాద్, ఏప్రిల్ 12 : రాష్ట్రంలో అర్బన్ నక్సల్స్ లేరని డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. అర్బన్ ప్రాంతాల్లో మావోయిస్టు సానుభూతిపరులు ఉండవచ్చేమో కానీ, సాయుధ నక్సలైట్లు మాత్రం లేరని స్పష్టం చేశారు. మావోయిస్టు గణపతి ఎప్పుడు లొంగిపోతారనే విషయమై తమకు సమాచారం లేదని తెలిపారు. పెద్దపల్లి జిల్లా రామగుండంలో పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మించిన పోలీస్ గృహ సముదాయాన్ని ఆదివారం ఆయన ప్రారంభించారు. అనంతరం రామగుండం కమిషనరేట్‌లో పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'అరైవ్ అలైవ్' కార్యక్రమాన్ని ఒక ఉద్యమంగా కొనసాగించాలని సూచించారు. గతంలో రవాణా శాఖ మాత్రమే రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించేదని, ఈసారి ప్రభుత్వంలోని అన్ని శాఖలు భాగస్వాములు అవుతాయన్నారు. అనంతరం మంచిర్యాల




జిల్లా కన్నెపల్లిలో నిర్మించిన పోల?సస్టేషన్‌ను డీజీపీ ప్రారంభించారు. ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెనలో పోలీసుల ఆధ్వర్యంలో నిర్మించిన లైబ్రరీని ప్రారంభించడంతోపాటు పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు

లోలం గ్రామంలో ముదిరాజ్ కుటుంబాలపై

# వేధింపులు

రాళ్లు వేయడం పెద్ద మాలయం చుట్టూ కంచె ఏర్పాటు చేయడం ద్వారా భయభ్రాంతులకు గురి చేస్తున్నారని తెలిపారు. అంతేకాకుండా శేఖర్ గంగాధర్ తిరుమల గంగాధర్ పెద్ద గంగారం కుటుంబాలను ఎండలోనే నిర్బంధించినట్లు వారు ఇళ్ళ ముందు రాళ్లు వేసి బయటకు రానీయకుండా అడ్డుకుంటున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు ఓవైపు బెదిరింపులు వస్తున్నాయని వారు తెలిపారు. ఈ తరుణమాల నేపథ్యంలోన గ్రామానికి చెందిన 50 ముదిరాజ్ కుటుంబాలు జీవ ఆందోళనలో ఉన్నాయని ముదిరాజులు తెలిపారు. ఈ విషయమై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి. బాధితులకు రక్షణ కల్పించి సమస్యను పరిశించాలని గ్రామస్తులు కోరారు.

## రాష్ట్రంలో భానుడు భగ..భగ..



మల్కాపూర్‌లలో 41.5 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. మరో 4రోజుల పాటు ఎండల తీవ్రత ఉంటుందని హెచ్చరిస్తూ వాతావరణ శాఖ ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. మధ్యాహ్నం 12నుంచి సాయంత్రం 4గంటల వరకు బయటకు వెళ్లకపోవడమే శ్రేయస్కరమని అధికారులు సూచిస్తున్నారు. హైదరాబాద్-విజయవాడ, హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారులు మధ్యాహ్న వేళ ఎండమావులను తలపించాయి. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దర్శనానికి వచ్చిన భక్తులు ఎండల తీవ్రతకు ఇబ్బందిపడ్డారు. కొండపై నీడకోసం జర్మనీ టెక్నాలజీ టెంట్లు, కాళ్లు కాలకుండా కార్పెట్లు వేసినప్పటికీ, భక్తుల రద్దీకి సరిపోని పరిస్థితులు నెలకొన్నాయి.

# కుల గణనతోనే సామాజిక న్యాయం: భట్టి

### కుల గణనతోనే సామాజిక న్యాయం: భట్టి

**హైదరాబాద్, ఏప్రిల్ 12:**
జాతీయ స్థాయిలో సమగ్ర కులగణన జరగాల్సిందేనని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క అన్నారు. సమగ్ర కులగణన జరిగితేనే సామాజిక న్యాయం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఆల్ ఇండియా ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కిరణ్‌కుమార్ రాసిన 'క్యాస్ట్ సెన్సెస్ డీపెనింగ్ ఆఫ్ సోషల్ జస్టిస్' అనే పుస్తకాన్ని ఆదివారం ప్రజాభవన్‌లో భట్టి విక్రమార్క ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జాతీయ స్థాయిలో నిర్వహించే జన గణనలో అన్ని కులాల సామాజిక, విద్య, ఆర్థిక స్థాయిలను తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన సమగ్ర కుల సర్వే దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని, దేశవ్యాప్తంగా సమగ్ర కుల జన గణన చేపట్టడానికి అది మార్గదర్శకంగా నిలుస్తుందని చెప్పారు. పుస్తక ఆవిష్కరణ అనంతరం బీసీ ఉపాధ్యాయులు, ప్రొఫెషనల్స్, మేధావులు, విద్యార్థుల జేఏసీ, ఆలిండియా



ఓబీసీ స్టూడెంట్స్ అసోసియేషన్ ప్రతినిధుల బృందంతో భట్టివిక్రమార్క సమావేశమయ్యారు.

## కందకుర్తిలో అరుణ్ యోగి రాజ్ శిల్పకళాచాతుర్యం..

**ప్రజా జ్యోతి బోధన్ రూరల్. ఏప్రిల్ 12..**
బోధన్ డివిజన్లోని రెంజల్ మండలానికి సమీపంగా ఉన్న కందకుర్తిలో భరతమాత ఆర్ఎస్ఎస్ వ్యవస్థాపక విగ్రహాలు ప్రత్యేకంగా ఆకర్షణగా నిలుస్తున్నాయి బలరాముని విగ్రహాన్ని మలిచిన ప్రసిద్ధ శిల్పియోగిరాజ్ వీటిని రూపొందించడం విశేషం గతంలో కేదార్నాథ్ శంకరాచార్యులు ఇండియా గేట్ సుభాష్ చంద్రబోస్ లాంటి విగ్రహాలను ఆయనే చెక్కారు అటు అయోధ్య కందకుర్తి విగ్రహాలను ఒకే శిల్పి రూపొందించడం చాలా ఆశ్చర్యంగా ఉంది



# కోటిన్నర కట్నం కోసం మాస్టర్ ప్లాన్

### ప్రీవెడ్డింగ్ షూట్ పేరుతో యువతికి వేధింపులు
### పోలీసులకు ఫిర్యాదుతో మోసగాడి అరెస్టు

దిల్‌సుఖ్‌నగర్, ఏప్రిల్ 12 : మ్యాట్రిమోనీ వెబ్‌సైట్ వేదికగా పరిచయం చేసుకుని కేంద్ర ప్రభుత్వ ఉద్యోగిని అంటూ నమ్మించిన ఓ యువకుడు.. పెళ్లి పేరుతో ఓ యువతి కుటుంబాన్ని నిలువునా ముంచేందుకు యత్నించాడు. భారీగా కట్నం డిమాండ్ చేయడంతో పాటు ప్రీ వెడ్డింగ్ షూట్ పేరుతో యువతిని గదికి పిలిచి వేధించాడు. అనుమానం వచ్చిన ఆమె కుటుంబ సభ్యులు ఆరా తీయగా అతడి మోసం వెలుగులోకి వచ్చింది. హైదరాబాద్‌కు చెందిన పనస మధు (30) ఓ మ్యాట్రిమోనీ వెబ్‌సైట్‌లో నకిలీ వివరాలతో ప్రొఫైల్ సృష్టించాడు. నల్గొండకు చెందిన ఓ యువతి ప్రొఫైల్‌ను చూసి పరిచయం చేసుకున్నాడు. ఆ తర్వాత ఆమెను పెళ్లి చేసుకుంటానని, వారి కుటుంబాన్ని కలిశాడు. తాను ఎఫ్‌సీఐ (ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా)లో గ్రేడ్-3 టెక్నికల్ మేనేజర్‌గా చర్లపల్లిలో పనిచేస్తున్నట్లు నమ్మించాడు. నకిలీ ఐడీ కార్డు కూడా చూపించాడు. నిజమని నమ్మిన యువతి కుటుంబ సభ్యులు పెళ్లికి ఒప్పుకున్నారు. వారు ధనవంతులు అని గుర్తించిన మధు.. రూ.2 కోట్ల కట్నం డిమాండ్ చేశాడు. చివరకు కోటిన్నరకు ఒప్పందం కుదిరి నిశ్చితార్థం పెట్టుకున్నాడు. ఇదిలా ఉండగా.. ప్రీ వెడ్డింగ్ షూట్ పేరుతో యువతిని హైదరాబాద్‌కు రప్పించిన మధు, చైతన్యపురిలోని ఓ గదికి తీసుకెళ్లి ఆమెను అనుమానిస్తూ వేధింపులకు గురిచేశాడు. అతడి ప్రవర్తనపై అనుమానం వచ్చిన యువతి కటుంబ సభ్యులకు తెలియజేసింది. దాంతో వారు మధు గురించి ఆరా తీయగా.. ఎఫ్‌సీఐలో ఉద్యోగం అబద్ధం అని తేలింది. అతడి మోసాన్ని గుర్తించిన బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయడంతో మధును ఆదివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.



# కామ్రేడ్ నూర్జహాన్ మరణం కార్మిక ఉద్యమానికి తీరని లోటు

## – సిఐటియు కామారెడ్డి జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్

**కామారెడ్డి ప్రతినిధి ఏప్రిల్ 12. (ప్రజాజ్యోతి)**

సిఐటియు నిజామాబాద్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ నూర్జహాన్ (43) అనారోగ్యంతో నిజామాబాద్ పట్టణంలోని వెల్నెస్ హాస్పిటల్లో శనివారం సాయంత్రం ఊపిరితిత్తుల సమస్య, గుండెపోటుతో మృతి చెందారు. ఆదివారం తన స్వస్థలం కామారెడ్డి జిల్లా బాన్సువాడలో కార్యక్రమశీ నిర్వహించడం జరిగింది నూర్జహాన్ మరణం కార్మిక, ప్రజాతంత్ర ఉద్యమానికి తీరని లోటు. నూర్జహాన్ మృతి పట్ల సిఐటియు కామారెడ్డి జిల్లా కమిటీ తీవ్ర సంతాపాన్ని తెలియజేస్తూ శ్రద్ధాంజలి ఘటిస్తున్నది. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.ఆదివారం బాన్సువాడలో జరిగిన అంతిమ యాత్ర కార్యక్రమంలో భాగంగా పూల మాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సిఐటియు కామారెడ్డి జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ మాట్లాడుతూ నూర్జహాన్ ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో కార్మిక సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడిన నాయకురాలు, జిల్లాలో బీడీ కార్మికులు, అంగన్వాడీలు, ఆశాలు, మధ్యాహ్న భోజన కార్మికులు, గ్రామ పంచాయితీ, మున్సిపల్, ఎలక్ట్రిసిటీ, మిషన్ భగీరథ తదితర కార్మికుల సమస్యల పరిష్కారానికై పోరాటాలు సమరశీలంగా నడిపిన మిలిటెంట్ నాయకురాలు. అన్నిరకాల కార్మికులను ఐక్యంగా సంఘటితం చేయడంలో నూర్జహాన్ పాత్ర మరువలేనిది. ఆమె కార్మిక హక్కులు, రక్షణ కోసం అనేక ఉద్యమాలు నడిపింది. నూర్జహాన్ మరణం నిజామాబాద్ జిల్లా కార్మికవర్గానికి, ప్రజాతంత్ర ఉద్యమానికి తీరని లోటు అని అన్నారు. నిజామాబాద్ ట్రేడ్ యూనియన్, ప్రజాతంత్ర ఉద్యమాల నిర్మాణంలో కామ్రేడ్ నూర్జహాన్ ముఖ్యమైన పాత్ర నిర్వహించారని అన్నారునూర్జహాన్ చిన్ననాటి నుండే వామపక్ష, ప్రజాతంత్ర ఉద్యమాలకు ఆకర్షితురాలై అనేక ప్రజా పోరాటాల్లో పాల్గొన్నారు. తన 8 నెలల పసిబిడ్డతో వరంగల్ సెంట్రల్ జైలులో 18 నెలల పాటు జైలు జీవితం కూడా గడిపింది. పేదలకు ఇళ్ళు, ఇండ్ల స్థలాలు





కావాలని చేసిన భూ పోరాటంలో కూడా పోలీసుల కేసులు, నిర్బంధాలను సైతం లెక్కచేయకుండా అలుపెరగని పోరాటం చేసింది. కడదాకా తాను నమ్మిన సిద్ధాంతం కోసం అహర్నిశలు పాటు పడింది. కార్మికవర్గానికి, ప్రజా ఉద్యమాలకు ఆమె లేని లోటు తీరనిది అని అన్నారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా నాయకులు వెంకట్ గౌడ్ కొత్త నరసింహులు మోతి రామ్ నాయక్ అరుణ్ రేణుక బాలమణి దొడ్లమోహన్ రవీందర్ దశరథ్ మంద శ్రీనివాస్ కర్రల సత్యం మహాదేవి గౌరీ పల్లవి మంగాదేవి రాజు కమ్మరి సాయిలు మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి జిల్లా నవోదయ పరీక్షలో జిల్లా వ్యాప్తంగా 19 ర్యాంకు సాధించిన విద్యార్థినికి ఘన సన్మానం



**బీర్కూర్, ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి)**

బీర్కూరు మండలం కిష్టాపూర్ గ్రామంలో మాచబోయిన ఆత్మరామ్,మమత గారి యొక్క కుమార్తె మాచబోయిన యశస్విని జవహర్ నవోదయ పరీక్షలో కామారెడ్డి జిల్లాలో 19వ ర్యాంకు సాధించడం జరిగింది. యశస్విని నిజాంసాగర్ నవోదయ పరీక్షలో మంచి ర్యాంక్ సాధించినందుకు కిష్టాపూర్ గ్రామ యువ నాయకుడు బుజ్జముల భాస్కర్ ఆధ్వర్యంలో యశస్విని కి సన్మానించడం జరిగింది. ఈ సన్మాన కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ అట్కరి కృష్ణ వార్డ్ మెంబర్ లు గోపాల్ సాయిలు కొట్టే రాజు అరుణ కృష్ణమూర్తి,గ్రామ యువకులు సంజీవ్,మల్లేష్, హన్మాండ్లు యాదు, వడ్ల లక్ష్మణ్ పాల్గొనడం జరిగింది.

# మూగజీవాలు తరలిస్తున్న వాహనం పట్టివేత




**సంగారెడ్డిపేట్,ఏప్రిల్12(ప్రజాజ్యోతి):**



అక్రమంగా మూగజీవాలను తరలిస్తున్న వాహనాన్ని ఆదివారం పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.మండలంలోని తాండూర్ మీదుగా అక్రమంగా గోవులను తరలిస్తున్నారని విశ్వసనీయ సమాచారం మేరకు తాండూర్ గ్రామ శివారులోని వాహనాన్ని తనిఖీ చేయగా అందులో 10 మూగజీవాలు ఉన్నాయని,ఈ మూగజీవాలు లింగంపేట్ నుండి తాండూర్ మీదుగా సంగారెడ్డి వైపు అక్రమంగా తరలిస్తుండంతో వాహనాన్ని పట్టుకొని సీజ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.ఈ మేరకు వాహనం డ్రైవర్ సాయిలు ను అదుపులోకి తీసుకొని వాహనంలోని మూగజీవాలను మెదక్ జిల్లా కేంద్రంలోని గోశాలకు తరలించి,డ్రైవర్ సాయిలు యజమాని అబ్దుల్ రహీంలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

## పేదల పక్షాన ప్రభుత్వం

**రాజంపేట ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి)**

రాజంపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశ కార్యక్రమం ఆదివారం ఘనంగా నిర్వహించబడింది. రాజంపేట గ్రామానికి చెందిన మేకల మాధురి (భర్త: మహేష్) గారికి కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు ప్రారంభోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు జుకంటి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ, పేదల పక్షాన ప్రభుత్వం నిలుస్తోందని, పేదలకు గృహ వసతి కల్పించేందుకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని తెలిపారు. ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా ప్రభుత్వం ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఇందిరమ్మ ఇల్లు కలను నిజం చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సలహాదారుడు మహమ్మద్ అలీ షబ్బీర్ అలీ గారికి, అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి




రేవంత్ రెడ్డి గారికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు బెస్ట్ చంద్రం, గ్రామ ఉపాధ్యక్షులు మేకల నర్సింలు, సొసైటీ మాజీ డైరెక్టర్ సాయిబాబా, గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు దొబ్బల దుర్గం, గ్రామ కిసాన్ సెల్ అధ్యక్షులు అంద్యాల సురేష్, పందుల చిన్న స్వామి, కుటుంబ సభ్యులు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు.

# నేడు గాంధారిలో

## 'అరైవ్ అండ్ అలైవ్' ప్రారంభం

### రహదారి భద్రతపై గ్రామసభ -- ప్రజలకు పిలుపు

**గాంధారి, ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి)**



రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల కార్యాచరణలో భాగంగా గాంధారి మండల కేంద్రంలో రహదారి భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. "అరైవ్ డ అలైవ్" (భద్రంగా ప్రయాణించు -- సురక్షితంగా ఇల్లు చేరు) అనే నినాదంతో ఈ నెల 12 నుండి 18వ తేదీ వరకు వారం రోజుల పాటు ఈ కార్యక్రమాలు నిర్వహించనున్నారు.ఈ సందర్భంగా నేడు ఉదయం 10 గంటలకు గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించనున్నట్లు పంచాయతీ కార్యదర్శి నాగరాజు తెలిపారు. సర్పంచ్ మమ్మాయి రేణుక-యాదవ్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో రహదారి భద్రత, ప్రమాదాల నివారణపై కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు.గ్రామంలో రహదారి భద్రత కోసం సర్పంచ్ ఆధ్వర్యంలో కనీసం 9 మంది సభ్యులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయనున్నారు. ఇందులో పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులు, వైద్యులు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు, ప్రభుత్వ ఉద్యోగులు, యువజన సంఘాల ప్రతినిధులు సభ్యులుగా ఉంటారు. మహిళలకు ప్రాధాన్యత కల్పిస్తూ కనీసం ముగ్గురు మహిళలను సభ్యులుగా ఎంపిక చేయనున్నారు.గ్రామంలోని ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి తక్షణ చర్యలు చేపట్టనున్నారు.రోడ్ల పక్కన ఉన్న బహిరంగ బావులకు రక్షణ కంచెలు ఏర్పాటు,మలుపుల వద్ద దృష్టికి ఆటంకంగా ఉన్న పొదలను తొలగించడం,వాట్సాప్ గ్రూపులతో అవగాహన,రహదారి భద్రతపై నిరంతర అవగాహన కల్పించేందుకు మరియు సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు ప్రత్యేక వాట్సాప్ గ్రూపులను ఏర్పాటు చేయనున్నారు.ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పాల్గొని, రహదారి భద్రతను సామాజిక బాధ్యతగా ముందుకు తీసుకెళ్లాలని అధికారులు సూచించారు. గ్రామ ప్రజా ప్రతినిధులు, ప్రజలు, మీడియా ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై గ్రామసభను విజయవంతం చేయాలని పంచాయతీ కార్యదర్శి కోరారు.

9

# బీబీపేట వాసికి రాష్ట్ర 3వ ర్యాంక్

**బీబీపేట్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 12**



బీబీపేట మండల కేంద్రానికి చెందిన బ్రాహ్మదండీ లత రాజు ల కుమార్తె బ్రాహ్మదండీ వినూత్న శ్రీ ఆర్యభట్ట కళాశాలలో యం పి సి రెండవ సంవత్సరం చదివి 994/1000 మార్కులతో రాష్ట్రంలో మూడవ ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా వినూత్నను న్యూస్ టుడే పలకరించగా తాను రాష్ట్రంలో మూడో ర్యాంకు రావడం చాలా ఆనందకరమని హర్షం వ్యక్తం చేసింది. అలాగే వినూత్న తల్లిదండ్రులు తన కుమార్తె రాష్ట్రంలో మూడవ ర్యాంకు సాధించడం ఎంతో ఆనందమని హర్షం వ్యక్తం చేశారు. తన బిడ్డపై తనకు నమ్మకం ఉన్నట్లు తను ఉన్నత స్థాయికి ఎదగాలని ఆ దేవుడి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని వారు కోరారు.

# ఇంటర్ ఫలితాలలో మోడల్ జూనియర్ కళాశాల విజయకేతనం

### -1000/988 మార్కులు సాధించిన బైపిసి విద్యార్థిని సాహితీ

**సదాశివ నగర్, ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి)**

ఈరోజు వెలువడిన ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో తెలంగాణ ఆదర్శ పాఠశాల సదాశివనగర్ జూనియర్ కళాశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారు. అని కళాశాల ప్రిన్సిపల్ రాజారెడ్డి. అన్నారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ సాధించిన విజయకేతనం దిగువ విధంగా ఉన్నాయి ద్వితీయ సంవత్సరంలో 107 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 73 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 68. 22 శాతం ఉత్తీర్ణత సాధించడం జరిగింది. అలాగే ప్రథమ సంవత్సర ఫలితాల్లో 134 మంది విద్యార్థులు పరీక్ష హాజరు కాగా 50 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై 37. 3% ఉత్తీర్ణత సాధించడం జరిగింది.

ఈ ఫలితాల్లో 1000 మార్కులకు గాను బైపిసి ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థిని సాహితీ. 988 మార్కులు సీఈసీ విద్యార్థి సింధు. 967 మార్కులు ఎంపీసీ విద్యార్థి శ్రీ వన్య. 944 మార్కులు సాధించడం జరిగింది. మరియు ప్రథమ సంవత్సరం సంబంధించి సీఈసీ విద్యార్థి సిహెచ్ రుచిక. 459 మార్కులు 500 మార్కులకు గాను బైపిసి విద్యార్థి సాత్విక. 426 మార్కులు 440 గాను ఎంపీసీ విద్యార్థి ఏ నిషిత. 444 మార్కులు 470 మార్కులకు గాను ఎమ్ఈసి విద్యార్థి జీ.మనీషా. 340 మార్కులు 500





మార్కులకు గాను సాధించడం జరిగింది విద్యార్థులు విజయకేతనం నిదుర వెయ్యడానికి తల్లిదండ్రులకు కళాశాల ఉపాధ్యాయ సిబ్బందికి ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ప్రిన్సిపాల్ శుభాకాంక్షలు తెలియజేశారు.

# రైతు కల్లం అభివృద్ధి పనికి సహకరించిన ఎమ్మెల్యే

### -రైతు పంట ఆరబోత పనులకు సహకరించిన ఎమ్మెల్యే మదన్మోహన్ రావు

**సదాశివనగర్, ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి)**

సదాశివనగర్ మండలం తీర్మాన్ పల్లి గ్రామంలో రైతులు పండించిన పంట ఆరబోత అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మదన్మోహన్ రావు. సహకరించారని ఉప సర్పంచ్ మారా రమేష్ రెడ్డి. ఒక ప్రకటనలో తెలిపారు. ఉప సర్పంచ్ మాట్లాడుతూ రైతులు పండించిన పంటలు ఆరబెట్టడానికి రైతు కళ్ళం లేనందున గ్రామ రైతులు ఎమ్మెల్యే మదన్మోహన్ రావు. ను మర్యాదపూర్వకంగా కలిసి రైతు కళ్ళం అభివృద్ధి పనులు చేపట్టాలని అడగగా వెంటనే స్పందించి రైతు కళ్ళం అభివృద్ధి పనులకు సహకరిస్తానని చెప్పడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లాల్ సింగ్. సుధాకర్ రెడ్డి. ముడుపు బలరెడ్డి. కావిటి సాయిలు. పైడి తిరుపతిరెడ్డి. ఆనందరావు. రాజు.



రాజమౌళి. పైడిభైరవరెడ్డి. ప్రసాద్. మైసగౌడ్. వీరేశం వెంకయ్య సదానంద రెడ్డి. శ్రీనివాస్. హార్వెస్టర్ రాజారెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

## పొలంలో విద్యుత్ మోటారు చోరీ

**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్12(ప్రజాజ్యోతి):**



వ్యవసాయానికి నీళ్లు అందించే విద్యుత్ మోటారు చోరీకి గురైన సంఘటన నాగిరెడ్డిపేట్ మండలంలోని మాసాన్ పల్లి గ్రామంలో చోటుచేసుకుంది.ఎస్సై భార్గవ్ గౌడ్ వివరాల ప్రకారం మాసాన్ పల్లి గ్రామానికి చెందిన బేగరి సూర్య కుమార్ తన పొలంలో వ్యవసాయ నీటి అవసరాలకు నిజాంసాగర్ ప్రాజెక్ట్ బ్యాక్ వాటర్ నుంచి ఉపయోగించే ఓపెన్ వెల్ మోటారును ఆదివారం మధ్యాహ్నం గుర్తు తెలియని దొంగిలించినట్లు 100కు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి వెళ్లి పిర్యాదు స్వీకరించి సూర్యకుమార్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## వాటర్ ట్యాంకర్ ద్వారా నీటి సరఫరా

**సదాశివనగర్,ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి)**

ఎండ తీవ్రతకు నీటిమట్టం అడుగంటి పొగ లింగంపల్లి గ్రామంలో నీటి కొరత ఉన్నందున గ్రామ ప్రజలకు నేటి సమస్య ఉండకుండా స్థానిక సర్పంచ్ టెక్రియల్ లావణ్య-రమేష్. ఉప సర్పంచ్ ఎడ్ల గంగారం మరియు పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో ట్యాంకర్ ద్వారా ప్రజలకు ఇబ్బంది కలగకుండా నీటి పంపిణీ చేశారు. గ్రామస్తులు సంతృప్తి వ్యక్తం చేశారు.



## మిషన్ భగీరథ పైప్ లైన్ లీకేజీ...



**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్12(ప్రజాజ్యోతి):**

నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని గోలిలింగాల గేట్ సమీపంలో శనివారం రాత్రి మిషన్ భగీరథ పైప్ లైన్ పగిలి కింది గ్రామాలైన మాల్తుమ్మెద,మాల్తుమ్మెద గేట్,పోచారం,వదలపర్తి,గోలిలింగాల గ్రామాలల్లో తాగునీటి సరఫరాకు అంతరాయం ఏర్పడింది .గత రెండురోజుల నుండి ఇలా త్రాగునీరు వృధాగా పోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ పైపు పగిలి ఉండడంతో నీరు వృధాగా పోవడంతో ప్రజలు త్రాగునీరు రాక ఇబ్బందులు కలగడంతో ఆదివారం మిషన్ భగీరథ అదికారులు పైప్ లైన్ లీకేజీని మరమ్మతులు చేపట్టారు.



## పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడి



**రామారెడ్డిఫిబ్రవరి 12 (ప్రజా జ్యోతి)**

రామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో జూద స్థావరం పై పోలీసుల మెరుపు దాడి ఏడుగురు పట్టివేతఅక్రమ పేకాట స్థావరాల పై నిఘా కొనసాగుతోంది. చట్టపరమైన చర్యలు తప్పవు జూదం అనేది కేవలం ఒక వ్యసనం మాత్రమే కాదు అది ఒక కుటుంబం యొక్క ఆర్థిక పునాదులను కూల్చే సామాజిక మహమ్మారి. క్షణికానందం కోసం జూదానికి బానిసలైతే, అది అప్పుల ఊబిలోకి నెడుతూ, చివరికి ఆత్మహత్యల వంటి దారుణ పరిణామాలకు దారితీస్తుంది. ప్రజలు, ముఖ్యంగా యువత, ఇటు వంటి అక్రమ మార్గాలకు దూరంగా ఉండి బాధ్యతాయుత పౌరులుగా తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలి.చట్ట వ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించే వారిపై నిరంతరం నిఘా కొనసాగుతుందని, ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు.

## మానవత్వం చాటుకున్న మియాపురం శశికాంత్



**బాన్సువాడ ఆర్ సి ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి)**

బీర్కూరు మండల కేంద్రంలో కాశ బోయిన పీరయ్య కుటుంబ నిరుపేద కావడముతో పీరయ్య ఇంట్లో కార్యక్రమం ఉండడంతో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకులు మియాపురం శశి కాంత్ వారి కుటుంబానికి 25 కిలోల బియ్యం పంపిణీ చేశారు .ఈ సందర్భంగా మియాపురం శశికాంత్ మాట్లాడుతూ బీదవారు ఎవరైనా ఆపదలో ఉంటే తనను సంప్రదించాలని అన్నారు తన వంతు సహాయం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం పి పి విజయ ప్రకాష్ ,కోరిమే రఘు ,ప్రశాంత్,సాయిరాం,బాలకృష్ణ,పృథ్వీ రాజ్,మేఘనాథ్,అశోక్,అజార్,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## అమర్లబండ లో పెద్దమ్మ పండగ ఉత్సవాలు

### -ఉత్సవాలో నీటి కొరతను తీర్చిన సర్పంచ్

**సదాశివనగర్, ఏప్రిల్ 12 (ప్రజాజ్యోతి)**

పెద్దమ్మతల్లి ఉత్సవాల్లో భాగంగా అమర్లబండ గ్రామంలో నీటి కొరత ఉన్నందున ప్రజలకు నీటి సమస్య ఉన్నందున ప్రజలకు ట్యాంకర్ ద్వారా నీటి పంపిణీ సర్పంచ్ బాలరాజు. చేయించారు నీటి సమస్య తీర్చడం ద్వారా గ్రామస్తులు సంతృప్తి వ్యక్తం చేశారు.



# ఇంటర్ ఫలితాల్లో సత్తా చాటిన ఆదర్శ కళాశాల విద్యార్థులు



ఎంపీసీ ద్వితీయ సంవత్సరం కాట్రోత్ హారిక 970/1000



బైపీసీ ద్వితీయ సంవత్సరం సంగీతా 878/1000



సీఈసీ ద్వితీయ సంవత్సరం ఇలియాజ్ 716/1000



ఎంపీసీ మొదటి సంవత్సరం కుమ్మరి కావ్య 438/470



మొదటి సంవత్సరం బైపీసీ వడ్ల జగదీశ్వర్ 380/380



మొదటి సంవత్సరం సీఈసీ వికాసిని 372/500

**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్12(ప్రజాజ్యోతి):** ప్రైవేట్ కాలేజీలే కాదు.. ప్రభుత్వ కాలేజీల్లో చదివి ర్యాంకులు సాధించవచ్చు అని నిరూపించారు నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలోని ఆదర్శ కళాశాల విద్యార్థులు ముఖ్యంగా ఇంటర్ పరీక్ష ఫలితాల్లో అమ్మాయిలు సత్తా చాటారు.ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 75.75 శాతం ఫలితాలతో మొత్తం 66 మంది విద్యార్థులు కు 50 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.ఎంపీసీ ద్వితీయ సంవత్సరంలో 1000 మార్కులకు గాను కాట్రోత్ హారిక 970,భవాని 896,బైపీసీ ద్వితీయ సంవత్సరంలో సంగీతా 878,దీక్ష 878 సీఈసీలో ఇలియాజ్ 716,రాఘవేంద్ర 699 లు ఉత్తమ మార్కులు సాధించారు.ఎంపీసీ మొదటి సంవత్సరంలో కుమ్మరి కావ్య 438,సాత్విక్ రెడ్డి 416, బైపీసీ మొదటి సంవత్సరం వడ్ల జగదీశ్వర్ 380,హన్సిక 360,సీఈసీలో వికాసిని 372,దివ్య 363,ఏంఈసీలో శ్రావణి 480,హరిచారణ్య 410 మార్కులు సాధించారు .ప్రథమ సంవత్సరంలో మొత్తం 126 మంది విద్యార్థులు కు 56 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. విద్యార్థులు మంచి మార్కులు సాధించడంతో కళాశాల ప్రిన్సిపల్ రాం ప్రసాద్,అధ్యా పకులు,తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.



మొదటి సంవత్సరం ఏంఈసీ శ్రావణి 480/500

## ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభించిన మాచారెడ్డి మాజీ ఎంపీపీ లోయపల్లి నర్సింగ్ రావు





**– రేవంత్ రెడ్డి ప్రభుత్వంతోనే పేదల కలలు సాకారం**

**– మాచారెడ్డి మాజీ ఎంపీపీ లోయపల్లి నర్సింగ్ రావు**

**మాచారెడ్డి ఏప్రిల్ 12.(ప్రజా జ్యోతి)** మాచారెడ్డి మండల కేంద్రం ఘనపూర్(ఎం) గ్రామంలో ఆదివారం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల సందడి నెలకొంది. గ్రామంలో నూతనంగా నిర్మించిన 3 ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశంలో మాచారెడ్డి మాజీ ఎంపీపీ లోయపల్లి నర్సింగ్ రావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అటు పేదలకు సొంతింటి కలను నెరవేరుస్తూనే, "ఇందిరమ్మ రాజ్యం – ఇంటింటికీ సౌభాగ్యం" నినాదంతో అర్హులైన ప్రతి నిరుపేదకు గృహ నిర్మాణానికి ఆర్థిక సాయం అందిస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో, స్థానిక సర్పంచ్లు, ఉప సర్పంచ్లు,ట్రస్ట్ చైర్మన్ నర్సింహా రెడ్డి,మాజీ ఎంపీటీసీ చంద్రునాయక్, మాజీ కౌన్సిలర్ రామ్మోహన్, ఏఎంసి మాజీ చైర్మన్ స్వామి గౌడ్,పంచాయితీ సెక్రటరీలు, మహిళ సంఘాల సభ్యురాల్లు,గ్రామస్తులు, పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# తూంపల్లి, గోప్య తండాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాల ప్రారంభం

### దళారులను ఆశ్రయించొద్దని రైతులకు సూచన

**నిజామాబాద్ రూరల్: ఏప్రిల్, 12 (ప్రజా జ్యోతి)** సిరికొండ మండలం తూంపల్లి సొసైటీ ఆధ్వర్యంలో తూంపల్లి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ జింక రాజేందర్, సీఈఓ దేవిలాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ప్రకారం ఏ గ్రేడ్కు క్వింటాల్కు ?2389, బి గ్రేడ్కు ?2369 చెల్లిస్తున్నందున రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని సూచించారు. దళారులను ఆశ్రయించి మోసపోవద్దని హెచ్చరించారు.అలాగే గోప్య తండాలో స్థానిక కాంగ్రెస్ నాయకుడు, సర్పంచ్ మంజుల భర్త సంతోష్, సీఈఓ దేవిలాల్ కలిసి వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకు ధాన్యాన్ని విక్రయించాలని, దళారులను దూరంగా ఉంచుకోవాలని రైతులకు సూచించారు. సన్న వడ్లకు ప్రభుత్వం బోనస్ అందిస్తున్నందున ప్రతి రైతు ప్రభుత్వ కేంద్రాలను వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో ఉప సర్పంచ్ లు, కాంగ్రెస్ నాయకులు నల్ల బుచ్చన్న, సొసైటీ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## ఇంటర్లో మెరిసిన బీర్కూర్ విద్యార్థిని రవళిక

### – రాష్ట్ర స్థాయిలో ప్రతిభ



**బాన్సువాడ ఆర్సి, ఏప్రిల్ 12 (ప్రజా జ్యోతి):** బీర్కూర్ గ్రామానికి చెందిన నిరడీ రవళిక ఇంటర్మీడియట్ పరీక్షల్లో అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు పొందింది. శ్రీ చైతన్య కళాశాలలో చదువుతున్న ఆమె, బిపిసి గ్రూప్లో మొదటి మరియు రెండవ సంవత్సరం కలిపి 1000 మార్కులకు గాను 970 మార్కులు సాధించింది. ఈ ఫలితంతో రవళిక స్టేట్ ర్యాంకర్గా నిలిచి తన ప్రతిభను చాటుకుంది.ఈ సందర్భంగా రవళిక తల్లిదండ్రులు నిరడీ శ్రీనివాస్, నిరడీ గంగామణి ఆనందం వ్యక్తం చేశారు. గ్రామంలోని బంధుమిత్రులు, స్థానికులు రవళికను అభినందిస్తూ ఆమె భవిష్యత్తు మరింత ఉజ్వలంగా ఉండాలని ఆశీర్వదించారు.గ్రామానికి గర్వకారణంగా నిలిచిన రవళిక విజయాన్ని గ్రామస్థులు ప్రత్యేకంగా కొనియాడుతున్నారు.

## ధర్మారెడ్డిలో బాల్య వివాహం అడ్డుకున్న పోలీసులు...

**నాగిరెడ్డిపేట్,ఏప్రిల్12(ప్రజాజ్యోతి):** ధర్మారెడ్డి గ్రామంలో ఓ బాల్యవివాహాన్ని పోలీసులు ఆదివారం అడ్డుకున్నారు..ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం లింగంపేట్ మండలంలోని శెట్పల్లి గ్రామానికి చెందిన ఓ యువకుడు నాగిరెడ్డిపేట మండలంలోని ధర్మారెడ్డి గ్రామానికి చెందిన ఓ మైనర్ బాలికకు ఆదివారం వివాహం జరిపించేందుకు ధర్మారెడ్డి గ్రామంలో కళ్యాణ వేదికను ఏర్పాటు చేశారు. కాగా పక్కా సమాచారం మేరకు పోలీసులు,చైల్డ్ వెల్ఫేర్ అధికారులు అక్కడికి చేరుకుని బాల్య వివాహమును అడ్డుకొని ఇరువురి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. బాలికకు 18 సంవత్సరాలు పూర్తి అయిన తర్వాతనే వివాహం జరిపించాలని తల్లిదండ్రులకు సూచించారు. బాలికను చైల్డ్ ప్రొటెక్షన్ వారికి అప్పజెప్పారు. బాల్యవివాహాలు చేస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై కోరారు.

## ఇంటర్లో ప్రతిభ కనబరిచిన బీబీపేట విద్యార్థినీ

### రాష్ట్రస్థాయిలో ర్యాంకు సాధించిన దేవునిపల్లి రాగిణి



**బీబీపేట్ ప్రజా జ్యోతి ఏప్రిల్ 12** బీబీపేట మండల కేంద్రానికి చెందిన దేవునిపల్లి రాగిణి ఎస్ ఆర్ కళాశాలలో చదివి ఇంటర్ మీడియట్ లో అద్భుతమైన ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి లో గుర్తింపు పొందింది.1000 మార్కులకు గాను 980 మార్కులను సాధించి ప్రతిభ కనబరిచింది. ఇట్టి ఫలితాలలో రాగిణి స్టేట్ యాంకర్ గా నిలబడి తన ప్రతిభను చాటుకుంది. ఈ సందర్భంగా రాగిణి తల్లిదండ్రులు దేవునిపల్లి దేవరాజు వెంకటలక్ష్మి తన కూతురుకు స్టేట్ ర్యాంకు రావడం ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. గ్రామంలోనీ బంధుమిత్రులు ప్రాణికులు రాగిణి అభినందించి ఆమె భవిష్యత్తు మరింత ఉన్నత స్థాయిలో ఉండాలని ఆశీర్వదించారు.

## టి యు విద్యార్థినికి పార్లమెంట్లో మాట్లాడే అవకాశం



**నిజామాబాద్ రూరల్: ఏప్రిల్, 12 (ప్రజా జ్యోతి)** తెలంగాణ విశ్వవిద్యాలయం ఆంగ్ల విభాగానికి చెందిన కె. కీర్తనకు పార్లమెంట్లో మాట్లాడే అరుదైన అవకాశం లభించింది. "మీ నాయకుడు ఎవరు" కార్యక్రమంలో భాగంగా ఈనెల 14న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పార్లమెంట్ సెంట్రల్ హాల్లో ప్రసంగించనుంది.తెలంగాణ రాష్ట్రం నుంచి ఎంపికైన ఏకైక విద్యార్థినిగా నిలవడం గర్వకారణమని యూనివర్సిటీ వర్గాలు తెలిపాయి. ఆమెకు వీసీ, రిజిస్ట్రార్, అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

# ఇంటర్ ఫలితాల్లో మెరిసిన సిరికొండ ఆదర్శ విద్యార్థులు








### పిఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల ఘన విజయం

నిజామాబాద్ రూరల్: ఏప్రిల్, 12 (ప్రజా జ్యోతి)
సిరికొండలోని పిఎం శ్రీ తెలంగాణ ఆదర్శ పాఠశాల మరియు జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్మీడియట్ ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనబరిచి ఘన విజయాన్ని సాధించారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థులు కార్పొరేట్ కళాశాలలకు ఏమాత్రం తీసిపోకుండా అత్యుత్తమ మార్కులు సాధించి పాఠశాల ప్రతిష్ఠను మరింత పెంచారు.

ఫలితాల శాతం

ప్రథమ సంవత్సరంలో 138 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 82 మంది ఉత్తీర్ణులై 60 శాతం ఫలితాన్ని నమోదు చేశారు. ద్వితీయ సంవత్సరంలో 114 మంది హాజరుకాగా 78 మంది ఉత్తీర్ణులై 69 శాతం ఫలితాన్ని సాధించారు.

టాప్ స్కోరర్లు ప్రథమ సంవత్సరం
వీూజలో పెంట శ్రీ వందన (453/470) అగ్రస్థానంలో నిలవగా, గుర్రపు నికిత (437), చంద్రపల్లి పూజిత (433), పులి నీతు శ్రీ (403) ప్రతిభ కనబరిచారు.





దీఖ్రాజలో టీ. కీర్తన (382/440), జజుజలో లోలపు నేహా (421/500) ఉత్తమ ఫలితాలు సాధించారు.
ద్వితీయ సంవత్సరం
దీఖ్రాజలో తోట శృతిక (928/1000) టాప్‌గా నిలవగా, వీూజలో దుమల సుమలత (819), జజుజలో ప్రవీణ (809) మంచి మార్కులు సాధించారు.
ప్రిన్సిపాల్ అభినందనలు
విద్యార్థుల కృషి, అధ్యాపకుల అంకితభావమే ఈ విజయాలకు కారణమని ప్రిన్సిపాల్ గడ్డం రాజేష్ రెడ్డి తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత ఫలితాలు సాధించాలని విద్యార్థులను ప్రోత్సహించారు.త్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్, అధ్యాపక బృందం, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ మరియు సభ్యులు అభినందించారు.

# దేశ ద్రోహం కేసు పెట్టడం సరి కాదు.

**కమ్మర్ పల్లి ఏప్రిల్ 12,ప్రజా జ్యోతి.**
సిపిఎంఎల్ పార్టీ మాస్ లైన్ ప్రజాపంద కమ్మర్ పల్లి కార్యాలయం లో విలేకరుల సమావేశం నిర్యహించారు. ఈ సందర్భంగా సిపిఎంఎల్ ప్రజాపంద నిజాంబాద్ జిల్లా నాయకుల ఎస్ సురేష్ మాట్లాడుతూ నిత్యం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అలపెరుగని పోరాటం చేస్తున్న ప్రజాపందా మోసలైన పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోర్ట్ రంగారావు పై దేశద్రోహం కేసు పెట్టడం సరైన విధానం కాదని ఆయన చేసిన నేరం ఏంటి అని అట్టడుగున్న ప్రజల కోసం పనిచేయడం ఆయన చేసిన నేరమా అని ప్రశ్నిస్తున్నాం మోడీ చేస్తున్న విధానాలపై మోడీ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను దేశద్రోహమా అని ప్రశ్నిస్తున్నాం ఒకవేళ ప్రశ్నించడమే నేరం అనుకుంటే మీరు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలు ప్రజలందరూ జనతా ఖాతాలు తీసుకోండి జీరో ఖాతాలు తీసుకుంటే మీ ఎకౌంట్లో 15 లక్షల రూపాయలు ఇస్తామని అబద్ధాలు చెప్పడం దేశద్రోహం కిందికి రాదా అని ప్రశ్నిస్తున్నాం మీరు ఎన్నికల సందర్భంగా ఇచ్చిన వాగ్దానాలు అన్నిటిని కూడా దేశితోహం కిందికి తీసుకురావాలని అలా తీసుకోనప్పుడు ప్రజల కోసం పనిచేస్తున్న వారు ప్రశ్నించడం నేరమవుతుందా అని ప్రశ్నిస్తున్నాం




ఒకవేళ కేసులు వెత్తేయకపోతే మీ ప్రభుత్వానికి పుట్టగతులు లేకుండా పోతాయి అని చెప్పేసి తెలియజేస్తున్నాం కామ్రేడ్ పోర్ట్ రంగారావు పై పెట్టిన కేసుల్ని వెంటనే ఉప సమర్థించుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం సిపిఎంఎల్ మాసులైన ప్రజాపంద మోర్తాడు ఎర్రగట్ల మండలాల కార్యదర్శి జి కిషన్ సిపిఎంఎల్ మాసులైన ప్రజాపంద కమ్మర్పల్లి మండల నాయకులు వి బాలయ్య,వి సత్తెమ్మ,ఎస్ లక్ష్మి,ఈ గౌరీ, లస్మ,తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ ఫలితాల్లో కామధేను కళాశాల విద్యార్థుల ప్రభంజనం

### 81 శాతం ఉత్తీర్ణతతో మెరుగైన ఫలితాలు

**నిజామాబాద్ రూరల్: ఏప్రిల్, 12 (ప్రజా జ్యోతి)**
ఇంటర్మీడియట్ బోర్డ్ ఆదివారం విడుదల చేసిన ఇంటర్మీడియట్ ఫలితాల్లో సిరికొండ మండలంలోని కామధేను కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటుతూ మెరుగైన ఫలితాలు సాధించారు. మొత్తం విద్యార్థుల్లో 81 శాతం ఉత్తీర్ణత నమోదై కళాశాల ప్రత్యేక గుర్తింపు పొందింది.ప్రథమ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో డి. యశ్వంత్ (453/470) అగ్రస్థానంలో నిలవగా, ఎం. శ్రావణి (432/470), సి.హెచ్. లక్ష్మిప్రసన్న (422/470) మంచి మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరంలో ఎంపీసీ విభాగంలో బి. నితిన్ (915/1000), వి. అశ్విత (898/1000) అత్యుత్తమ ఫలితాలు నమోదు చేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ పుప్పాల లక్ష్మీ నర్సయ్య మాట్లాడుతూ విద్యార్థుల కృషి, అధ్యాపకుల శ్రమ ఫలితంగా ఈ విజయాలు సాధ్యమయ్యాయని తెలిపారు. అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను శాలువాలతో సత్కరించి అభినందించారు.
ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ప్రశాంత్, నరేందర్, మధు, శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.




## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి సర్పంచ్

**లచ్చ్వవర్ సుహాసినినితిన్.**

**దళారులను ఆశ్రయించొద్దని రైతులకు సూచన**



**రెంజల్,ఏప్రిల్, 12 (ప్రజా జ్యోతి),:**
రెంజల్ మండలంలోని సాటాపూర్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో సర్పంచ్ లచ్చావర్ సుహాసినినితిన్ వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర ప్రకారం ఏ గ్రేడ్‌కు క్వింటాల్‌కు ?2389, బి గ్రేడ్‌కు ?2369 చెల్లిస్తున్నందున రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని సూచించారు. దళారులను ఆశ్రయించి మోసపోవద్దని హెచ్చరించారు.ఈ కార్యక్రమాల్లో ఏపీఎం మోహన్,గ్రామస్తులు బోడ్డోళ్ల సాయిలు, శంషాద్దిన్,ఐకేపీ సిబ్బంది, రైతులు,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## తాళ్ల రాముడు గ్రామంలో ఐకెపి వడ్ల కొనుగోలు కేంద్రం ప్రారంభం

**దళారులను ఆశ్రయించొద్దని రైతులకు సూచన చేసిన సర్పంచ్**

**నిజామాబాద్ రూరల్ : ఏప్రిల్, 12 (ప్రజా జ్యోతి)**
సిరికొండ మండలం తాళ్ల రాముడు గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని సర్పంచ్ బాకారం వరలక్ష్మి సంతోష్, ఏపీఎం సువర్ణ కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహిళలకు అధిక సంఖ్యలో కొనుగోలు కేంద్రాలు కల్పించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే భూపతి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. దళారులను ఆశ్రయించవద్దని రైతులకు సర్పంచ్ సూచించారు.
అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాకారం రవి మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆదేశాల మేరకు ఐకెపి ద్వారా వడ్ల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించామని తెలిపారు. సిరికొండ మండలంలో ఐకెపి ద్వారా 24, సొసైటీ ద్వారా 16, ఐడీసీఎంఎస్ ద్వారా 11 కేంద్రాలు కలిపి దాదాపు 50కు పైగా కొనుగోలు కేంద్రాలు పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.
రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల్లోనే వడ్లను విక్రయించి, సన్న వడ్లకు ప్రభుత్వం అందించే బోనస్‌ను పొందుకోవాలని సూచించారు. దళారులను ఆశ్రయించి మోసపోవద్దని హెచ్చరించారు.
ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాకారం వరలక్ష్మి సంతోష్, ఏపీఎం సువర్ణ, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వాకారం రవి, సీసీలు, మహిళలు, రైతులు పాల్గొన్నారు.

